113) తోడి

ప॥ ఏల వూరుకొన్నాడవు ఇంకా నీవు। పాలించి మన లోనివే పంతాలు గావా॥

చ॥ మచ్చికతో నీవు నేను మాటలాడినందుకే। తచ్చి యాపె దిట్టుకొనీ దానే తాను।
విచ్చన విడి నందుకు వేడు కొనవయ్య నీవు। నెచ్చలి తన్నును కొంటే నిను నంట గాదా॥

**************************************************************************************************



**************************************************************************************************

చ॥ ఇద్దరము నేక తాన ఇట్లనుండి నందుకే। కొద్దిమీర చెలులపై గోపగించీని।
బుద్ధి చెప్పి చేయివట్టి బుజ్జగించవయ్య నీవు। పెద్దరిక మాపెదె నీపేరే యింతాగాదా॥

చ॥ మక్కువ శ్రీవేంకటేశ మనము గూడినందుకే। కక్కసించి వూరకైనా గాతాళించీని।
వొక్కటే ఆపె నేను వొరసి కూడితి విదె। నిక్కము దెలుసుకొంటే నీవు నీవే కావా॥